## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం, డిసెంబర్ 30, 2025 పేజీలు: 8




# లెక్క చెప్పాల్సిందే !

-సర్పంచ్,వార్డు అభ్యర్థులు ఓడినా సరే.. లెక్కలు చెప్పాల్సిందే !

-ఎన్నికల ఖర్చు వివరాలు 45 రోజుల్లో సమర్పించాలి...

-ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్29(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలో ఇటీవలే జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు నామినేషన్ వేసిన నాటి నుంచి పోలింగ్ ముగిసే వరకు ఎన్నికల ఖర్చుల లెక్కలు చెప్పాల్సి ఉంటుందని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీలో ఉన్న సర్పంచ్,వార్డు సభ్యులు అభ్యర్థులు ఓడినా,గెలిచినా ఫలితాలు విడుదలైన 45 రోజుల్లో లెక్కలు సమర్పించాలని,లెక్కలు చెప్పే విషయంలో అభ్యర్థులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. నాగిరెడ్డిపేట్ మండలంలో మొత్తం 27 గ్రామపంచాయతీలకు గాను 06 సర్పంచ్ స్థానాలు, 103 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా 21సర్పంచ్ స్థానాలకు, 129 వార్డు స్థానాలకు గాను రెండవ విడుతల్లో ఎన్నికలు నిర్వహించారమని. 21సర్పంచ్ స్థానాలకు 70 మంది మంది, 129 వార్డు స్థానాలకు 282 మంది అభ్యర్థులు పోటీచేశారని,వీరు నామినేషన్ వేసినప్పటి నుంచి పోలింగ్ ముగిసే వరకు చేసిన ఖర్చుల వివరాలు రోజు వారీగా తెలియజేయాలని అన్నారు.

-మిగతా 2లో..



కామారెడ్డి జిల్లా పరిధిలో చైనా

# మాంజా నిషేధం

- నిబంధనలకు విరుద్ధంగా విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు.
- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

2 లో



ప్రాణాలు పోతున్నా..

# పట్టించుకోరా...?



2 లో

-కార్మికులకు భద్రత కరువు

-కెమికల్ ఫ్యాక్టరీలతో అనారోగ్యం

-ఫ్యాక్టరీలో పని చేసే వారే కాదు..

-చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కూడా వ్యాధులు

-కార్మికులకు చట్టాలు వర్తించవా..!

-పరిశ్రమల యాజమాన్యాల నిర్లక్ష్యం

# ప్రాణాలు పోతున్నా..పట్టించుకోరా...?



**బిక్కనూరు డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)**
బిక్కనూర్ మండలం ప్రాంతంలో ఆయా గ్రామాలలో సైతం నెలకొల్పిన భారీ పరిశ్రమలు పెద్ద పెద్ద కెమికల్ ఫ్యాక్టరీల తో ప్రజలకు ప్రాణాపాయంగా మారిన వ్యర్థ పదార్థాలు ఏకంగా వాయు కాలుష్యమే కాకుండా నీటి కాలుష్యం కూడా జరుగుతుంది. భూగర్భ జలాలు కూడా కలుస్తానీరు గా మారుతున్న వైనం. ఇంత జరిగినా పట్టించుకోని అధికారులు ఈ ఫ్యాక్టరీలపై నియమ నిబంధనలు ఉండవా పట్టించుకోరా ప్రాణాలు పోతేనే స్పందిస్తారా, రోజురోజుకు పేట్రే అయిపోతున్న యాజమాన్యాలు,

### కార్మిక సంఘాల చట్టాలు వీళ్లకు వర్తించవా..!

పనికొద్దీ వేతనం అని ప్రపంచవ్యాప్తంగా కారల్ మార్క్ ఉద్యమకారుడు కార్మికులారా ఏకంకండి పనికి తగ్గ వేతనం కోసం ఎంతకైనా తెగించాలి. భయపడాల్సిన అవసరం లేదని ఎప్పుడో ప్రపంచవ్యాప్తంగా పిలుపునిచ్చారు ఎందుకు కార్మికులందరూ సంఘటితమై కొన్ని చట్టాలను ప్రభుత్వం రూపొందించింది. ఆ చట్టాలను కాలరాస్తూ కార్మికుల శ్రమను చమటల పిండి తాగేస్తున్న పరిశ్రమల యజమానులు వీరికి మానవత్వం కూడా లేదని చెప్పవచ్చు

### కార్మికుల సమస్యలను విస్మరించి..!

పరిశ్రమలలో పనులు వేగవంతంగా జరగాలి లేదంటే పనిలోకి వద్దు మీరు చేస్తారా చేయండి ఇచ్చింది తీసుకోండి లేదంటే వెళ్ళిపొండి. ప్రమాదం పొంచి ఉన్న ప్రాంతాలలో కూడా సెక్యూరిటీ రీజన్ లేకపోవడం ఎంతవరకు సమంజసం.పరిశ్రమలలో స్థానికులకు ముఖ్యంగా 30% నుండి 50% వరకు స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. అలాంటిది ఇక్కడున్న పరిశ్రమలు అంతా ఇంతా కాదు వారు చెప్పింది వేదం వారికి ప్రభుత్వం ఇబ్బందులను వర్తించవు ఎందుకంటే స్థానికులను చిన్నచూపు చూడడం వారికి ఎలాంటి వైద్యం, ఆర్థికంగా కుటుంబానికి చేయూత, విద్యాపరంగా, కార్మికుల కుటుంబాల పిల్లల భవిష్యత్తు కొరకు అంతేకాదు వారి ఆరోగ్య ద ృశ్య హెల్త్ కార్డు, లేబర్ కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్, పరిశ్రమలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు లేకపోవడం పరిపాడిగా మారింది.

### మీరు చేస్తారా వేరే వాళ్ళను తెమ్మంటారా..!

పరిశ్రమలలో స్థానికులను పక్కనపెట్టి వారికి మొండి చేయించు చూపిస్తూ.. వాళ్ల వీక్నెస్ ను అదులుగా చేసుకొని పక్క రాష్ట్రాలైనటువంటి బీహార్ ఝార?ండ్ రాష్ట్రాల నుండి అతి తక్కువ వేతరాలతో కార్మికులను తీసుకొచ్చి పనులు పెట్టుకోవడం వాళ్లతో పనులు చేయించుకోవడం స్థానికులను వెట్టిచాకిల చూడడం ఎంతవరకు సమంజసం దీనిపైన ప్రభుత్వ ద ృష్టి ఎందుకు పెట్టడం లేదు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గుడ్డి గుర్రానికి పళ ్ళ తోముతున్న వ్యసనంగా అధికారులు వ్యవహరిస్తున్నారా.? తక్షణమే వీరి పైన చర్యలు తీసుకోవాలి. విచారణ చేపట్టి అర్హులైన వారికి ఫ్యాక్టరీ తరఫున తగిన మూల్యం చెల్లించాలి. ఆర్థికంగా వారిని బలోపేతం చేసి వారి కార్మికుల అవగాహన సంబంధించి ఉపాధిలో బెనిఫిట్స్ గురించి ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తలదించి కార్మికులకు తగు న్యాయం చేసే దిశగా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి.

### కార్మికులకు భద్రత కరువైంది...

పరిశ్రమల రంగంలో పనిచేసే కార్మికులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. తరచూ ప్రమాదాలు చోటుచేసుకోగా.. ఒక్కోసారి కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొంతమంది క్షతగాత్రులుగా మిగులుతున్నారు. కార్మికుల ప్రాణాలు పోతున్నా.. యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఆయా గ్రామాలలో ఆ పరిశ్రమలో పనిచేసే కార్మికుల ప్రాంతంలో పరిశ్రమలు ఉన్నాయి. బిక్కనూరు, పెద్దమ్మ రెడ్డి, అంతంపల్లి, బాగిర్తి పల్లి, అయ్యవారిపల్లి, లాంటి గ్రామాలలో వ్యాధులతో అంతుచిక్కని రోగాలతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్న వైనం.

**ఆ పరిశ్రమలో పనిచేసే వారికి ఆరోగ్యపరంగా..!**

ఆరోగ్యపరంగా ఆ కార్మికులకు సరైన సమయానికి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయక కార్మిక హక్కులను పక్కనపెట్టి యాజమాన్యం ఒంటెద్దు పోకడతో అజమాయిసి చాలా ఇస్తున్నారు. ఈ పర్యవసరంగా కార్మికులకు అంతుచిక్కని వ్యాధులు బ్రెయిన్ స్ట్రోక్, లివర్ ఫంక్షన్, కిడ్నీ ప్రాబ్లమ్స్, ఆర్థరైటిస్, పెరాలసిస్, నిమోనియా, న్యూరాలజీ, ఫిట్స్, రావడం జరుగుతుంది.

కార్మిక చట్టాలను సైతం..!

యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయి. యంత్రాల మధ్య పనిచేసే కార్మికులకు హీట్ రెసిస్టెంట్ అఫ్రాన్లు, గమ్‌బూట్లు, హెల్మెట్లు గ్లౌజులు విధిగా అందించాలి. వీటిని అందించడంలో పరిశ్రమల యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. దీంతో పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులు మ ృత్యువాత పడుతున్నారు. బాధితులకు నామమాత్రంగా పరిహారం అందించిన దాఖలాలు అరుదు గా యాజమాన్యాలు చేతులు దులుపుకొంటున్నాయి.

అందని ఈఎస్ఐ సేవలు..!

బిక్కనూరు మండలంలో దాదాపు10 వరకు ఆయా చుట్టుపక్కల గ్రామాలలో సైతం పరిశ్రమలున్నాయి. వీటిలో తరచూ ప్రమాదాలు జరిగి కార్మికులు మ ృత్యువాత పడుతూనే ఉన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 22,800 మంది కార్మికులు గుర్తింపు పొందారు. కానీ వీరికి ఈఎస్ఐ సేవలు మాత్రం అందుబాటులోకి రావడం లేదు.పారిశ్రామిక లో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బాధితులను చేతులు దులుపుకునే విధంగా ఇంటికి పంపిస్తున్నారు. మాకు ఎలాంటి సంబంధం లేదు రేపటినుండి అని నేరుగా చెప్పేయడం. అత్యవసర వైద్యం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకే తక్షణం 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రితో పాటు అత్యాధునిక వైద్యసదుపాయాలు అందుబాటులోకి తేవాలని కార్మికులు కోరుతున్నారు. కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### అమ్మో ఆ పరిశ్రమలా..!

ప్రధాన రాజకీయ కుటుంబాలకు చెందిన వారి చేతిలో ఉన్నాయి. అక్కడ ప్రమాదాలు జరిగి కార్మికులు మ ృత్యువాత పడుతున్నా.. బయటకు రాకుండా మేనేజ్ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.మండలం లో నిర్వహణ అధికం. ఇక్కడ ప్రమాదాలు నిత్యక ృత్యంగా మారాయి. కానీ వెలుగుచూసిన ఘటనలు కొన్నే. రాజకీయ జోక్యంతో అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు హడావుడి చేయడం, ఆ తరువాత వాటి ఊసు మరిచిపోవడం పరిపాటిగా మారిందని ఆరోపిస్తున్నారు.

### కానరాని తనిఖీలు..!

వాస్తవానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి పరిశ్రమలను తనిఖీ చేయాలి. ఇన్‌స్పెక్టరీ ఆఫ్ ఫ్యాక్టరీస్, భూగర్భ గనుల శాఖ, కార్మిక శాఖ అధికారులు తనిఖీ చేయాలి. కానీ ఈ అధికారులు ఎక్కడుంటారో చెప్పలేని పరిస్థితి నెలకొంది.ఈ కార్యాలయాలు మాత్రం అధికారికంగా కొనసాగుతున్నాయి. సిబ్బంది కొరత సాకుతో తనిఖీలు సక్రమంగా సాగడం లేదు. పరిశ్రమల నిర్వహణలో యాజమాన్యాల నిర్లక్ష్యం, భద్రతాచర్యలు పాటించకపోవడం, కార్మిక చట్టాలను అమలు చేయకపోవడంతో కార్మికులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా కార్మికుల భద్రతపై ప్రభుత్వం ద ృష్టి సారించాల్సిన అవసరముంది.

పట్టించుకోని కార్మిక శాఖ..!

జిల్లాలో కార్మిక శాఖ ప్రేక్షక పాత్రకే పరిమితమవుతోంది. పరిశ్రమలు కార్మికులపై మోపుతున్న భారాన్ని పట్టించుకోవడం లేదు. కార్మిక చట్టాలను అమలుచేయకపోయినా చర్యలు తీసుకోవడం లేదు. కనీసం పరిశ్రమల్లో భద్రతా చర్యలు ఎలా ఉన్నాయో తనిఖీ చేసేందుకు కూడా ముందుకు రాకపోవడం దారుణం ఇప్పటికైనా ద ృష్టి పెట్టాలి.

భద్రత గాలికి..!

కార్మికుల భద్రతను గాలికొదిలేస్తున్నారు. పరిశ్రమల వద్ద కనీస భద్రతా చర్యలు చేపట్టడం లేదు.ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు. ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలు కోల్పోయే సమయంలో రేటు కట్టి చేతులు దులుపుకొంటున్నారు. కార్మిక చట్టాలు అమలుకావడం లేదు. చనిపోతున్నా పరిహారం దక్కడం లేదు.

## కామారెడ్డి జిల్లా పరిధిలో చైనా

# మాంజా నిషేధం



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 29. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా (సింథటిక్ / నైలాన్ దారం) విక్రయాలు మరియు వినియోగంపై పూర్తిస్థాయిలో నిషేధం అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, తెలిపారు.
రాబోయే సంక్రాంతి పండగ సందఠరేగా చైనా మాంజా ఎక్కువగా విక్రయించే దుకాణాలు, గోడౌన్లు, మార్కెట్లపై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారయ్యే ఈ చైనా మాంజా పర్యావరణానికి తీవ్రమైన విపత్తుగా మారడంతో పాటు, ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నదని తెలిపారు.
చైనా మాంజాను ఉపయోగించి గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక పక్షులు, పశువులు, సాధారణ ప్రజలు, ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. అలాగే గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు సైతం గాయపడిన సందరాలేు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. కొన్ని ఘటనల్లో చైనా మాంజా ప్రాణాపాయ పరిస్థితులకు కూడా దారితీసిందని తెలిపారు.
చైనా మాంజా విక్రయం, కొనుగోలు చేయడం పర్యావరణ పరిరక్షణ చట్టం %--% 1986 ప్రకారం నేరమని, నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజాను విక్రయించినా లేదా వినియోగించినా ఏడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ.10,000/- వరకు జరిమానా విధించే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిషేధిత మాంజాను విక్రయించే దుకాణాలపై కేసులు నమోదు చేయడమే కాకుండా,సంబంధిత వ్యాపార లైసెన్సులను కూడా రద్దు చేస్తామని స్పష్టం చేశారు.
ప్రజలు పర్యావరణానికి మరియు ప్రాణాలకు హాని కలిగించని సాధారణ పత్తి దారాన్ని మాత్రమే ఉపయోగించి గాలిపటాలు ఎగురవేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిధిలో ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు గాని, డయల్%--%100కు గాని లేదా టాస్క్ ఫోర్స్, సిసియస్ సీఐ శ్రీనివాస్ (మొబైల్ నం: 8712686112) కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు
గత సంక్రాంతి పండగ సందఠరేగా కామారెడ్డి జిల్లాలో చైనా మాంజా విక్రయానికి సంబంధించి కేసులు నమోదు చేయగా,రూ.1,52,000/- విలువ గల 65 బెండల చైనా మాంజాను స్వాధీనం (సీజ్) చేసుకోవడం జరిగిందని తెలిపారు.

# లెక్క చెప్పాల్సిందే

5వేల లోపు జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు గరిష‘ంగా రూ.1.50 లక్షలు,వార్డు సభ్యులు 30వేలు,ఐదు వేల కన్నాజనాభా ఎక్కువగా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు గరిష‘ంగా రూ.2.50 లక్షలు,వార్డు సభ్యులు 50 వేలు ఖర్చు చేయాలనే నిబంధనలు ఉన్నాయని,దీనికి లోబడి అభ్యర్థులు ఎన్నికల ఖర్చులు చూపించాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

**లెక్కలు చెప్పకపోతే పదవిని కోల్పోయే అవకాశం**

ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు అధికారులకు ఎన్నికలకు సంబంధించిన ఖర్చుల వివరాలు నిర్దేశించిన గడువులోపు చెప్పకపోతే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పదవిని కోల్పోయే అవకాశంతోపాటు మూడేండ్లు ఎన్నికల్లో పోటీకి అనర్హులయ్యే అవకాశాలూ ఉన్నాయి. మండలంలో రెండవ విడతలో భాగంగా నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిన నేపథ్యంలో గ్రామాల అభ్యర్థులు జనవరి 27 లోపు ఎన్నికల ఖర్చుల వివరాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో గాంధారి క్రీడాకారుడి ఘన విజయం





**గాంధారి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర స్థాయి శివాజీ మహారాజ్ బాక్సింగ్ ఆహ్వానిత పోటీల్లో గాంధారి మండల కేంద్రానికి చెందిన అర్జున్ గజానంద్ దేశముఖ్ బంగారు పతకం సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచినట్లు మాజీ జెడ్పీటీసీ హరలే తానాజీ రావు తెలిపారు. ఈ పోటీలు ఈ నెల 28వ తేదీ నుంచి హైదరాబాద్ నగరంలోని పూల్ బాగ్ చమన్ జీహెచ్ఎంసీ క్రీడామైదానంలో నిర్వహించగా, వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న ప్రతిభావంతుల మధ్య జరిగిన పోటీల్లో అర్జున్ అదుతే ప్రతిభను కనబరిచి బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అర్జున్ కోచ్ భవానీ ప్రసాద్ వద్ద ప్రత్యేక శిక్షణ పొందుతూ రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు సాధిస్తున్నాడని తెలిపారు. అలాగే, గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న అర్జున్, చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తున్నాడని ప్రశంసించారు. అర్జున్ సాధించిన ఈ విజయం గాంధారి మండలానికి మరింత కీర్తి తీసుకువచ్చిందని పలువురు అభినందనలు తెలిపారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు నిలిపివేయాలి

## గాంధారిలో శాంతియుత ర్యాలీ

**గాంధారి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ గాంధారి మండల కేంద్రంలో సోమవారం భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. శివ దత్త సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో వందలాది భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందరరేగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, దేవాలయాలపై విధ్వంసాలు జరగడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ఘటనలను వెంటనే నిలిపివేసేందుకు అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకొని అక్కడి హిందువులకు తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. హిందువులపై జరుగుతున్న హింసాత్మక చర్యలను తక్షణమే ఆపి, శాంతి భద్రతలు నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు ప్రపంచ దేశాలను కోరారు. సనాతన ధర్మాన్ని కాపాడుకునే హిందువుల సహనాన్ని పరీక్షించవద్దని నిర్వాహకులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సమితి సభ్యులతో పాటు పెద్ద



సంఖ్యలో భక్తులు ఫ్లెక్సీలు, ప్లకార్డులతో పాల్గొని నినాదాలు చేస్తూ శాంతియుతంగా తమ నిరసనను తెలిపారు.

# గ్రామపంచాయతీ అధికారిపై చర్యలు తీసుకోవాలి.

## తాసిల్దార్‌కు సర్పంచ్ అనిల్ కుమార్ లిఖిత పూర్వక ఫిర్యాదు.

బాన్సువాడ/బీర్కూర్ ఆర్ సి డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)

బీర్కూరు మండలం భరింగేడిగి గ్రామపంచాయతీ అధికారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్ తాసిల్దార్ భుజంగరావుకు సోమవారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామంలో రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం మట్టి తవ్వకాలు చేపట్టగా, వాటిని నిలిపివేయాలని గ్రామ పంచాయతీ అధికారి మల్లేష్ ఆదేశించినట్లు సర్పంచ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అంశంపై సర్పంచ్ హోదాలో తాను అధికారితో మాట్లాడిన సమయంలో ఆయన అసభ్య పదజాలంతో దూషించారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులైన సర్పంచులను గౌరవించకుండా, అనుచిత పదజాలంతో మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని సర్పంచ్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఇటువంటి ప్రవర్తన ప్రజా ప్రతి నిధులను అగౌరవ పరిచినేనట్లని ఆందోళన వ్యక్తం చేశారు. అసభ్యంగా మాట్లాడిన కాల్‌కు సంబంధించిన రికార్డును కూడా తాసిల్దార్‌కు సమర్పించినట్లు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, సంబంధిత గ్రామపంచాయతీ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే భరింగేడిగి గ్రామం నుంచి ఆయనను బదిలీ చేయాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. ఈ ఫిర్యాదుపై అధికారులు ఎలా స్పందిస్తారన్నది గ్రామ ప్రజల్లో ఆసక్తిగా మారింది.



# మండల సమైక్య సమావేశం

**భిక్కనూరు, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండల లోని మండల సమైక్య కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ఎన్ పి ఏ రికవరీ, శ్రీనిధి బ్యాంక్ లింకేజీ,జీవనోపాదులు, వ్యవసాయేతర జీవనోపాదులు, లైవ్ స్టాక్, పెరటి కోళ్ల పెంపకం, మేకల గొర్రెల పెంపకం,సబ్ కమిటీల ఏర్పాటు, నూతన గ్రామ సంఘ భవనాల నిర్మాణం గురించి, యూనిఫామ్ చీరల పంపిణీల గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమైక్య పాలకవర్గం ఏపిఎం సాయిలు, సీసీలు, అకౌంటెంట్ గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిక

**- గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం**



**భిక్కనూరు డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికైన సర్పంచ్ గొల్ల అరుణ స్వామి, కరుణాకర్ సోమవారం రోజు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందరరేగా సర్పంచ్ అరుణ స్వామి మాట్లాడుతూ... గ్రామంలోని ప్రతి చిన్న సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజాసేవ చేయాలన్న ఆకాంక్షతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచర్ల గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, పిసిసి జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధికి నిధులు కావాలి

**- అంతంపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా మొదటి కర్తవ్యం**

**- ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**



**భిక్కనూరు, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలంలోని అంతంపల్లి గ్రామంలో ఎన్నికైన సర్పంచ్ వలకొండ మంజుల సంజీవరెడ్డి సోమవారం రోజు గ్రామ అభివృద్ధి లో భాగంగా, ప్రభుత్వ సలహాదారు మమ్మద్ షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇందులో భాగంగా సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి గ్రామ అభివృద్ధి కొరకు నిధులను మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని తెలిపింది. ఈ కార్యక్రమంలో చిట్టెడు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నిట్టూరు నిర్మల విరోబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి గంగారెడ్డి,అమృత రెడ్డి, గోపాల్, స్వామి, రాములు, అఖిల్, భాను, అరవిందులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవ మనుగడ

**- కాలుష్య నివారణకు మొక్కల పెంపకం తప్పనిసరి**

**భిక్కనూరు, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం పెద్దమల్లరెడ్డి గ్రామంలో 2025 - 26 గాను మొక్కల నర్సరీ ప్రారంభించడం జరిగింది. ఈ సందరరేగా సర్పంచ్ కోడూరి సాయ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయితీకి సంబంధించిన ప్రతి ఇంటికి ఐదు మొక్కల చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపాడు. గ్రామంలోని రోడ్డుకు ఇరువైపులా వాటిని నాటి, సామాజిక అడవుల పెంపకం చేయాలని తెలిపాడు. గ్రామ చుట్టుపక్కల ఉన్న పరిశ్రమల ద్వారా వాయు కాలుష్యం నీ అరికట్టే ముందస్తు చర్యగా మొక్కల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. ఈ కార్యక్రమంలో ఈవో పాతలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# బీర్కూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎస్పీ

**బాన్సువాడ/బీర్కూరు ఆర్‌సీ డిసెంబర్ 29(ప్రజా జ్యోతి)**

బీర్కూరు పోలీస్ స్టేషన్‌ను సోమవారం బాన్సువాడ డివిజన్ డిఎస్పీ విట్టల్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందరరేగా పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను ఆయన పరిశీలించి, విధుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.నూతన సంవత్సర వేడుకల సందరరేగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని డిఎస్పీ ఆదేశించారు. న్యూసెన్స్ స ృష్టించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా గుట్కా, మట్కా, దొంగతనాలు వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక ద ృష్టి సారించాలని సూచించారు. అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ రూరల్ సీఐ, బీర్కూరు ఎస్సై మహేందర్, ఎ ఎస్ ఐ అమ్రు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.



# షీ టీమ్స్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం






**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 29. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబ ృందంచే సోమవారం బస్టాండ్ ఆవరణలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై టోల్ ఫ్రీ నంబర్.1930, షి టీమ్స్ నంబర్.8712686094, అత్యవసర సమయంలో డయల్100 కాల్ చేయాలని,రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్, సెలోఁనే డ్రైవింగ్, మాదకద్రవ్యాలు గంజాయి, డ్రగ్స్ సేవించి యువత పెడదారి, మహిళలు చిన్న పిల్లలపై జరుగు హత్య నేరాలు, లైంగిక నేరాలపట్ల, సేల్ ఫోన్స్ , యూట్యూబ్, ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్, సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబ ృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, శేషారావు, ప్రభాకర్, సాయిలు, భాను తదితరులు పాల్గొన్నారు.

# సర్వపూర్ రైతువేదికలో జాతీయ వ్యవసాయ మిషన్‌పై అవగాహన

**గాంధారి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని సర్వపూర్ గ్రామంలో సోమవారం రైతువేదికలో జాతీయ వ్యవసాయంపై జాతీయ మిషన్ కింద రైతులకు అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి రాజలింగం నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, సర్వపూర్ గ్రామంలో సుమారు 125 ఎకరాల విస్తీర?ంలో సహజ వ్యవసాయం చేపట్టేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు లాభసాటిగా ఉండే సహజ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్వపూర్, గండివేట్ ఏఈఓలు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, స్థానిక రైతులు పాల్గొన్నారు. అనంతరం అధికారులు రైతులతో కలిసి జొన్న, మొక్కజొన్న పంట పొలాలను సందర్శించి, పంటల పరిస్థితిని పరిశీలించి, అవసరమైన సలహాలు, సూచనలు అందించారు.ఈ అవగాహన కార్యక్రమం రైతులకు



ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాల్గొన్న రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

**రామారెడ్డి డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత నట్టాల నివారణ శిబిరాలను గొర్రెల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని రెడ్డిపేట సర్పంచ్ నాగులపల్లి రాజేందర్ సూచించారు. రెడ్డిపేట్ గ్రామంలో జరిగిన ఉచిత నటల నివారణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ శ్రీనివాసరావు, నారాయణ జె వివో,రమేష్ విఎ, సిబ్బంది. ఆంజనేయులు, బలమని, గోపాలమిత్ర హారిక, స్వామి మరియు గొర్రెల పెంపకం దారులు, రాములు, రాజయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. నిర్వహించిన శిబిరంలో 1404 జీవాలకు నటన నివారణ మందులు అందించడం జరిగిందని తెలిపారు.



# తండా అభివృద్ధికి సహకరించాలి







**సదాశివనగర్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం వజ్జపల్లి గ్రామ సర్పంచ్ గా ఇటీవలే ఎంపిక అయిన బానోత్ సంధ్య భర్త ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల ప్రధాన కారుదర్శి విజయ్ కుమార్ ఉప సర్పంచ్ రవీందర్ తో కలసి సదాశివనగర్ మండల తహసిల్దార్ సత్యనారాయణ,ఎంపీడిఓ సంతోష్ కుమార్,సీఐ సంతోష్ కుమార్,ఎస్సై పుష్పరాజ్,ఎంపిఓ సురేందర్ రెడ్డి,ఏపీఎం ప్రసాద్,సిహెచ్ఓ నాగరాజు లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామ అభివ ృద్ధికి సహకరించాలని అధికారులను కోరారు.కలిసికట్టుగా పనిచేసి వజ్జపల్లి తండా పంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేలా సహాయ సహకారాలు అంద జేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద బోరు మోటారు బిగింపు



**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి**

కామరెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి దగ్గర నూతన పాలక వర్గం నూతన మోటార్ దించడం జరిగింది ఈ కార్యక్రమం లో సర్పంచ్ చిందం మల్లేష్ ఉపసర్పంచ్ సిద్ధం స్వామి వార్డు మెంబర్లు మల్కీ మానేవ్వా షేక్ అజీజ్ లోకోటి మోహన్ రావు దుబ్బాక సంతోష్ కనకంటి లక్ష్మి కొత్త బాలమణి కొప్పుల సాయవ్వ మాదాని నవీన్ చెట్కూరి ప్రణీత్ మొగుల్లా సాయగౌడ్ ఏ ఈ ఈ శ్రీనివాస్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ఐఐటీ భువనేశ్వర్ ఆధ్వర్యంలో కే. టి. ఎస్ స్కూల్ లో క్విజ్జాన్ పరీక్ష






**గాంధారి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**
దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఐఐటీ సంస్థలలో ఒకటైన ఐఐటీ భువనేశ్వర్ ఆధ్వర్యంలో గాంధారి మండలంలోని కే.టి.ఎస్ పాఠశాలలో 'క్విజ్జాన్ 'పరీక్షను సోమవారం నిర్వహించారు. గత మూడు రోజులుగా ఐఐటీ భువనేశ్వర్ బృందం విద్యార్థులకు ఇంగ్లీష్, మ్యాథ్స్, ఆటిట్యూడ్ అంశాలపై అవగాహన కల్పించి, వాటి ఆధారంగా ఈ పరీక్ష నిర్వహించారు.ఈ క్విజ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను తదుపరి రౌండ్‌కు ఎంపిక చేసి ఐఐటీ భువనేశ్వర్ క్యాంపస్ సందర్శనకు పంపించనున్నారు. అక్కడ మూడు రోజుల పాటు జరగనున్న ప్రవాహ కల్చరల్ ఫెస్ట్ లో విద్యార్థులు పాల్గొనడంతో పాటు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇస్రో, డీఆర్‌డీఓ ఎగ్జిబిట్‌లను సందర్శించే అవకాశం కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బి. తేజ (ఐఐటీ%--%బీబీఎస్), కే.టి.ఎస్ స్కూల్ ప్రిన్సిపల్ పరశురాం, డైరెక్టర్ సూరత్ రామ్, హరి, విజయ్తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఇంతటి ప్రతిష్టాత్మక అవకాశాన్ని కే.టి.ఎస్ పాఠశాల విద్యార్థులు పొందడంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## నాగిరెడ్డిపేట్ చెరువు కట్టపై వీధి దీపాల ఏర్పాటు

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్29(ప్రజాజ్యోతి):**



నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంనుంచి నాగిరెడ్డిపేట గ్రామానికి వెళ్లే మార్గంలో రాత్రి వేళల్లో లైటింగ్ సదుపాయం లేకపోవడంతో చీకటిలో వాహనదారులు, పాదచారులు ప్రయాణిస్తే ప్రమాదాల నివారణకు,గ్రామ ప్రజల సౌకర్యార్థం చెరువు కట్ట పై వీధి దీపాల ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ మన్నే వెంకటి తెలిపారు.ఈ కట్టపై చెట్లు,పిచ్చి మొక్కలు పెరిగిపోయి ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురుకోవడంతో,అదేవిధంగా పాఠశాల విద్యార్థులు,గ్రామస్థులు కట్ట పై ఉన్న చెట్ల పై కోతులు ఉండడం వల్ల తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారని వీటిని ద ృష్టిలో పెట్టుకొని చెట్ల కొమ్మలను జేసిబి ద్వారా పూర్తిగా తొలగించి విద్యుత్ స్థంబాలకు వీధి దీపాలు ఏర్పాటు చేసి,విద్యుత్ సరఫరా కల్పించి లైట్లను ప్రారంభించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఖోఖోలో మెరిసిన స్ప్రింగ్ ఫీల్డ్స్ విద్యార్థి ఆదిత్య

**క్రీడా-2026లో రోయింగ్ లయన్స్ జట్టు ఘన విజయం**

**గాంధారి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలంలోని పద్మాజీవాడి ఎక్స్‌రోడ్ సమీపంలో నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు ప్రత్యేక గుర్తింపు పొందిన స్ప్రింగ్ ఫీల్డ్స్ హై స్కూల్ డే కమ్ రెసిడెన్షియల్ మరోసారి తన ప్రతిభను చాటింది. ఈ పాఠశాలకు చెందిన ఐదో తరగతి విద్యార్థి ఆదిత్య ఖోఖో పోటీల్లో అదుతే ప్రతిభను కనబరిచి ప్రథమ బహుమతిని సొంతం చేసుకున్నాడు.సోమవారం నిర్వహించిన 'క్రీడా%--%2026' క్రీడోత్సవాల్లో రోయింగ్ లయన్స్ (గర్జించే సింహాలు) జట్టు తరపున పాల్గొన్న ఆదిత్య వేగవంతమైన కదలికలు, చురుకుదనం, తెలివైన వ్యూహాలతో ప్రత్యర్థి జట్లను మట్టికరిపించి ప్రేక్షకుల ప్రశంసలను అందుకున్నాడు. జట్టు సభ్యుల మధ్య సమన్వయం, క్రమశిక్షణతో కూడిన ఆటతీరు విజయానికి ప్రధాన కారణమైంది.విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా స్ప్రింగ్ ఫీల్డ్స్ హై స్కూల్ యాజమాన్యం నిరంతరం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రత్యేక శిక్షణ, సౌకర్యాలతో విద్యార్థులను ప్రోత్సహిస్తోందని నిర్వాహకులు తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ సమతుల్య అభివ ృద్ధి సాధించే విధంగా పాఠశాల కార్యాచరణ సాగుతోందని పేర్కొన్నారు.బహుమతి ప్రదానోత్సవంలో పాఠశాల డైరెక్టర్ గోపాల్ రెడ్డి, డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ వీరభద్రప్పలు ఆదిత్యను, జట్టు సభ్యులను అభినందించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, "స్ప్రింగ్ ఫీల్డ్స్ హై స్కూల్ విద్యార్థులను కేవలం పరీక్షలకే కాకుండా జీవితానికి సిద్ధం చేస్తుంది. క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయి" అని తెలిపారు.అకాడమిక్ ఫలితాలతో పాటు క్రీడా విజయాలతోనూ ముందుకు సాగుతున్న స్ప్రింగ్ ఫీల్డ్స్ హై స్కూల్, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులను తయారు చేసే కేంద్రంగా నిలుస్తుందన్న విశ్వాసాన్ని ఉపాధ్యాయులు వ్యక్తం చేశారు.



## నూతన ఎంపీడీవో కు సన్మానం



**రామారెడ్డి డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన కురుమ ప్రవీణ్ నూతనంగా నాగిరెడ్డిపేట్ మండల ఇంచార్జ్ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన సందరరేగా వారి సొంత గ్రామం రామారెడ్డి గ్రామం లోని చిన్ననాటి మిత్రులు, మిత్రులు, గ్రామ యువకులు, 5:30 బ్యాచ్ సభ్యులు, సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఇలాంటి మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరడం జరిగింది.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

**- ఎల్లారెడ్డిలో జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం**
**- బూత్‌స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు కాంగ్రెస్ యువజన బలోపేతం చేద్దాం**
**- రానున్న ఎన్నికల్లో వ్యూహాత్మకంగా ప్రణాళికతో వెళ్దాం**
**- రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జోనల్ ఇన్చార్జి థామస్**

ఎల్లారెడ్డి, డిసెంబరు 29 (ఆంధ్ర జ్యోతి):
దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జోనల్ ఇంచార్జ్ థామస్ అన్నారు. సోమారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జోనల్ ఇన్చార్జ్ థామస్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి జిల్లా ఇంచార్జ్ వినూత్న రెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు మధుసూదన్ రెడ్డిలు హాజరై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ఎన్నికల సంఘం కలిసి చేస్తున్న ఊటుచూరి కుట్రలను స్పష్టంగా వివరించారు. అదేవిధంగా విత్ ఐవైసీ యాప్ వినియోగం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి అంశాలను ప్రజలకి సమర్థవంతంగా తీసుకెళ్లి విధానాలపై యువజన కాంగ్రెస్ నాయకులకు దిశనిర్దేశం చేశామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి... కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయాలన్నారు. యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ పాత్రను బలోపేతం చేయడంపై దృష్టి సారించాలన్నారు. రానున్న ఎన్నికల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించేలా కార్యకర్తలు, యువకులు పనిచేయాలన్నారు. సోషల్ మీడియా పార్టీ కార్యక్రమాలు విస్తృత ప్రచారం చేయాల న్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జోనల్ ఇన్చార్జ్ థామస్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి జిల్లా ఇంచార్జ్ వినూత్న రెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన అధ్యక్షులు సర్దార్ నాయక్, శ్రీనివాస్, సయ్యద్ మన్సూర్, వివిధ మండలాల యువజన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో ముందస్తు అరెస్టులు

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలంలో బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ల అరెస్ట్ కామారెడ్డి ముట్టడి కార్యక్రమాన్ని పురస్కరించుకొని శాంతి భద్రతల దుష్ట కామారెడ్డి మండలంలోని పాలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్లను దేవినిపల్లి పోలీసులు ఉదయం 4 గంటలకు ముందస్తు అరెస్టు చేశారు ఈ సందరరేగా మాజీ సర్పంచ్ ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన కొత్త మమత రాజు రాఘవపూర్ గ్రామానికి చెందిన సాగర్ గౌడ్ నరసన్నపల్లి కి చెందిన ధ్యాప హనుమాన్లు లింగయ్య పల్లి గ్రామానికి చెందిన దేమే అపర? రవి తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు ఉదయ 10 గంటలకు విడుదల చేశారు అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అడ్డుకోవడంలో భాగంగానే ఈ ముందస్తు అరెస్టు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు ముందస్తు అరెస్టులపై బి ఆర్ ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తున్నారని విమర్శించారు పార్టీ కార్యకర్తలు నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వం దామణ కాండకు పాల్పడుతుందని ఆరోపించారు మండలంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది



# గర్గుల్ గ్రామంలో నాటు బాంబుల కలకలం

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లాలో నాటు బాంబుల పేలుళ్ల కలకాలం రేపాయి ఈ ఘటన మండలంలోని గర్గుల్ లో చోటు చేసుకుంది కాగా ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది గర్గుల్ గ్రామానికి చెందిన మొగుళ్ల సాయ గౌడ్ చెందిన పంట చేనులో శనివారం ఉదయం సాయ గౌడు తమ్ముడు రామ గౌడ్ నీళ్లు పారించడానికి వెళ్ళాడు ఆ సమయంలో భారీ శబ్దం రావడంతో వెళ్లి చూడగా అక్కడ ఓ కుక్క తల పగిలి మృతి చెందింది చుట్టుపక్కల చుట్టుపక్కల చూడగా పొగ రావడాని గమనించి నాటు బాంబులు పేలినట్టుగా గుర్తించారు గుర్తు తెలియని వ్యక్తులు లు తమ పంట చేనులో బాంబులు పడేసి ఉండడంతో అది తెలియని కుక్క నోట పట్టుకోగా తలపై మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు తమకు హాని చేయడానికి బాంబులు పడేసి ఉంటారని సదరు రైతు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు తమా చేనులో బాంబులు పడేసి తమకు హాని కలిగించాలని ప్రయత్నించిన దుండగలపై కఠిన చర్యలు తీసుకోవాలని సాయ గౌడ్ తో పాటు చుట్టుపక్కల రైతులు కోరుతున్నారు పేలుడు ఘటనకు సంబంధించి పోలీసులు విచారణ జరుపుతున్నారు అడవి పందుల కోసం ఎవరైనా పెట్టి ఉంటారా లేదా కావాలని పెట్టారా అనేది పోలీసులు విచారణలో తేలనుంది ఈ విషయమై



దేవునిపల్లి ఎస్సై రంజిత్ కు వివరణ కోరగా బాంబులు పేలిన ఘటన నిజమేనని దీనిపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామన్నారు

# గుప్త నిధుల పేరుతో మోసం

## కేసు నమోదు, నిందితుడి అరెస్ట్ ఎస్సై పుష్ప రాజ్



**సదాశివనగర్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామంలో ఒక వ్యక్తి ఇంట్లో గుప్త నిధులు ఉన్నాయని నమ్మించి అమాయకుని నుంచి నగదు వసూలు చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వాసి అయిన కే. నరసింహారెడ్డి అనే వ్యక్తి గుప్త నిధులు ఉన్నాయని చెబుతూ వాటిని పూజల ద్వారా తీసి ఇస్తానని నమ్మించి మోసగించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు సదాశివనగర్ పోలీసులు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి



నిందితుడిని అరెస్ట్ చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం గుప్త నిధులు చూపిస్తామని, పూజలు చేయాల్సి ఉంటుందని చెప్పి వారి వద్ద నుంచి నగదు వసూలు చేశారు. మోసపోయామని గ్రహించిన బాధితులు సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై పుష్పరాజ్ కేసు నమోదు చేసి వేగంగా దర్యాప్తు చేపట్టారు.

దర్యాప్తులో నిందితుల పాత్ర స్పష్టంగా తేలడంతో వారిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఇటువంటి గుప్త నిధుల పేరుతో జరుగుతున్న మోసాలకు ఎవరూ గురి కాకూడదని, నాటు మందులు మ్యాజిక్లు మంత్ర మంత్రాలు వాటిని నమ్మి మోసపోవద్దని పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి మోసాలకు ఎవరినైనా పాల్పడితే ఎవరిపైన అనుమానం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఎస్సై పుష్పరాజ్ ప్రజలను కోరారు.

## చైనా మాంజా నిషేధం

**- చైనా మాంజాతో పతంగులు ఎగురవేరాదు**
**- అమ్మిన, కొన్న కఠిన చర్యలు తప్పవు**



**మాచారెడ్డి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండల, పాల్వంచ మండల ప్రజలకు ఈరోజు మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో చైనా మాంజా వాడకం నిషేధమని, అమ్మిన, కొన్న చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ దుకాణ యజమానుదారులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పల్లెల్లో పతంగుల పండగ సంబరాలు మొదలయ్యాయి కాబట్టి వాహనదారులు అప్రమత్తంగా ఉండి మెడకు రుమాలు కట్టుకోవాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించడం జరిగింది.

## రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి



**రామారెడ్డి డిసెంబర్ 29(ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో సోమవారం రైతు సహకార సంగం ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేశారు. నాట్లు ఊపందుకున్న నేపథ్యంలో, దుక్కిలో వేయడానికి డిఏపి అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యవసాయ అధికారులు జిల్లా అధికారులు స్పందించి రైతులకు కావలసిన అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. యూరియా ఎకరానికి మూడు బ్యాగులు ఇవ్వడం,వలన సరిపోవడం లేదు కనుక రైతులకు సరిపడా పాత పద్ధతి ప్రకారం యూరియా సప్లై చేయాలి అన్నారు. నేరుగా రైతుల నుంచి ప్రతిసారి జిరాక్స్ కాపీలు తీసుకోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతుల కోరారు.

## జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్,వార్డు సభ్యులకు సన్మానం

**నాగిరెడ్డిపేట్, డిసెంబర్29(ప్రజాజ్యోతి):**

గ్రామపంచాయితీ ఎన్నికల్లో పద్మశాలి కులస్థుల నుంచి గెలుపొందిన సర్పంచ్,వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు సిరిగాధ లక్ష్మి నర్సయ్య హాజరై విజయం సాధించిన జప్తి జానకంపల్లి సర్పంచ్ వర్షిణినితో,వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి కులస్థులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఈ దిశగా యువకులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ బొమ్మడి రాజయ్య,ఆర్గనైజింగ్ సెక్రటరీలు బోగ వెంకటనారాయణ, దూస వెంకటస్వామి,పాగల రాజయ్య,ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడు పొశెట్టి,నాగిరెడ్డిపేట్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మల్లేషం,ఉపాధ్యక్షుడు విఠల్, ప్రధానకార్యదర్శి మంత్రి ఆంజనేయులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్...

**నాగిరెడ్డిపేట్, డిసెంబర్29(ప్రజాజ్యోతి)**

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ పిలుపు మేరకు సోమవారం హైదరాబాద్ వెళుతున్న మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు దారబోయిన కృష్ణ,జానకంపల్లి గ్రామా మాజీ సర్పంచ్ సాయిలు ను నాగిరెడ్డిపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ..గ్రామాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ క్రమంలో పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న మాజీ సర్పంచులను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. న్యాయబద్ధంగా తమకు రావాల్సిన బిల్లులు, బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.



## యాడారం గ్రామానికి రాత్రిపూట బస్సులు నడపాలి

### బీబీపేట్ సర్పంచ్ ఎదుల్ల సాద్వీక

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 29**

బీబీపేట మండలంలోనీ రామ్ రెడ్డి పల్లి, యాడవరం గ్రామాలకు గతంలో నడిచిన విధంగా రాత్రిపూట బస్సులను నడపాలని బిబిపేట గ్రామ సర్పంచ్ ఏదుల సాత్విక సోమవారం కామారెడ్డి బస్ డిపో మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఆర్టీసీ అధికారులు ఇట్టి వినతి పత్రాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ సాత్విక తెలిపారు.



# వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిన ఎల్లారెడ్డిపల్లి సర్పంచ్ మఠంల శేఖర్

### వాహనదారులకు హెల్మెట్ వితరణ



ఇందల్వాయి, డిసెంబర్ 29,( ప్రజా జ్యోతి న్యూస్ ):
మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో భారత్ మాత వద్ద దూర ప్రాంత వాహనదారులకు 10రూపాయలకు హెల్మెట్ వితరణ ను నూతన సర్పంచ్ మఠంల శేఖర్, సుజాత లు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందరరేగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై సందీప్ పాల్గొన్నారు. ఈ సందరరేగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల వారికి పది రూపాయలకే హెల్మెట్ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దూర ప్రాంతాల వాహనదారులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. చాలామంది వాహనదారులు హెల్మెట్ ధరించకుండా ప్రయాణాలు అర చేతులో పెట్టుకొని వాహాదారులు ప్రయాణం సాగిస్తూ ఉంటారని. వారికి ప్రమాదాలు జరగకుండా ఉండాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన అన్నారు. ప్రమాదాలను ద ృష్టిలో పెట్టుకొని ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. దూర ప్రాంతాల వాహనదారులు పది రూపాయలకు హెల్మెట్ తీసుకొని తిరిగి సాయంత్రం వారికి అందించే విధంగా వాహనదారుల నుండి వారి చిరునామా తోపాటు ఫోన్ నెంబర్ నమోదు చేసుకొని హెల్మెట్ ఇస్తున్నట్లు ఆయన అన్నారు. తమ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని అన్నారు. తమ గ్రామంలో కోతుల బెడద ఉన్నందున గొరిల్లా ట్రైల్స్ పరికరాలను తెప్పించి కొద్దిమేరా కోతుల బెడద లేకుండా చేశామని అన్నారు. యువత మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల డ్రగ్స్ వంటి భారీన పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సక్కి లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, శ్రవణ్,నగేష్, పాలకవర్గం సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి



ఇందల్వాయి, డిసెంబర్ 29ప్రజా
జ్యోతి న్యూస్
మండల కేంద్రంలోని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలు నూతన సంవత్సర వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఎస్సై సందీప్ సోమవారం తెలిపారు. ఈ సందరరేగా బహిరంగ ప్రదేశంలో మద్యం తాగడం నిషేధమని మద్యం తాగి వాహనాలు నడిపినట్లు అయితే డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినట్లైతే కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. మద్యం మత్తులో ఇష్ట రాజ్యాంగ వాహనాలు నడపరాదని తమ అనుమతి లేకుండా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించరాదని అన్నారు. పరిమితికి మించి సౌండ్ సిస్టం వాడరాదని ప్రజలకు ఇబ్బంది కలిగే క్రాకర్స్, బాణసంచాలు పేల్చారాదని ఆయన స్పష్టం చేశారు. మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని ఒకవేళ ఇస్తే వాహన యాజమాన్యాలపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. త్రిబుల్ రైడింగ్ సైలెన్సర్ తీసేసి శబ్ద కాలుష్యం చేస్తూ వాహనాలు నడిపినట్లయితే అలాంటి వాహనాలను సీజ్ చేయబడతాయని తెలిపారు. అతివేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. ప్రతి వాహనదారుడు తూచా తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని ఆయన అన్నారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని వారిపై తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

# తెలంగాణ ఆదర్శ పాఠశాల,కళాశాలలో కెరియర్ గైడెన్స్  రోల్ మోడల్ కార్యక్రమం





**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 29 (ప్రజాజ్యోతి)**
సిరికొండ మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల %d% కళాశాల లో సోమవారం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్యసాధన పట్ల ప్రేరణ పెంపొందించేందుకు కెరియర్ గైడెన్స్ %d% రోల్ మోడల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెరియర్ గైడెన్స్‌గా ప్రఖ్యాత న్యాయవాది అడ్వకేట్ మోహన్ నాయక్, రోల్ మోడల్‌గా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీమతి సునీత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడ్వకేట్ మోహన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే స్పష్టమైన లక్ష్యాలు నిర్ధేశించుకొని కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. న్యాయవృత్తిలోని అవకాశాలు, క్రమశిక్షణ, నైతిక విలువల ప్రాధాన్యతను వివరించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సునీత మాట్లాడుతూ అటవీ శాఖ ఉద్యోగాల ప్రాధాన్యత, ప్రకృతి పరిరక్షణలో యువత పాత్రను వివరించి, పట్టుదలతో ముందుకు సాగితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యమని విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థులు అతిథులతో నేరుగా ప్రశ్నలు అడిగి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మంచి ఉత్సాహాన్ని నింపిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ హేమలత మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జీపీ సిబ్బందిని సన్మానించిన సర్పంచ్.



**రెంజల్, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ సుహాసిని నితిన్ గ్రామపంచాయతీ సిబ్బందిని సోమవారం రోజున సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుహాసిని నితిన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గల సిబ్బంది ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వర్తిస్తూ గ్రామపంచాయతీకి తమ సమస్యలను చెప్పుకోవడానికి వచ్చిన గ్రామ ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని ఆమె సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ సుహాసిని నితిన్ కు శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మెహబూబ్ అలీ,వార్డు మెంబెర్ అశోక్, పంచాయతీ సిబ్బంది మంగుత్, కృష్ణ, చింటూ,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

ఇందల్వాయి, డిసెంబర్ 29,( ప్రజాజ్యోతి న్యూస్):
మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను సోమవారం ఎంపీడీవో అనంతరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు నాణ్యమైన పోషక పదార్థాలు అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో నిల్వ ఉన్న సరుకులను పర్శిలించి కాలం చెందిన పోషక పదార్థాలు పిల్లలకు అందించవదని అన్నారు. అధిక పోషక విలువలు ఉన్న కోడి గ్రుడ్డు ను ప్రతి రోజు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లోకాని గంగామణి, గంగారాం, ఉప్ప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి భరత్, కారోబార్ పోచయ్య, పాల్గొన్నారు.



# అరెస్టులను ఖండించిన మాజీ సర్పంచ్.ఏకార్ పాషా.

**రెంజల్, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలంలోని బీఆర్ఎస్ సర్పంచులను రెంజల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సాటాపూర్ మాజీ సర్పంచ్ ఏకార్ పాషా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు ఖర్చు చేసిన నిధులను రాబట్టడానికి ఈనెల 29న నిర్వహిస్తున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగానే పోలీసులు ముందస్తుగా బీఆర్ఎస్ సర్పంచ్లను అరెస్టు చేసి అధీనంలోకి తీసుకొని స్టేషన్లో హాజరు పరిచారు. ఈ అరెస్టులను మాజీ సర్పంచ్ ఏకార్ పాషా ఖండిస్తూ గ్రామాభివృద్ధి కొరకు ఖర్చు చేసిన నిధులను ఇవ్వమంటే అరెస్టులు చేస్తారా అని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో నీలా మాజీ సర్పంచ్ రాఘవేందర్, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# కొప్పర్తి క్యాంప్ సర్పంచ్‌గా సతీష్ ప్రమాణస్వీకారం

**బోధన్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**
సాలూర మండలం కొప్పర్తి క్యాంప్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన సతీష్ సోమవారం అధికారుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకార అనంతరం సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలకవర్గంతో కలిసి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రజల సహకారంతోనే గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మంత్రులను కలిసిన జానకంపేట్ సొసైటీ తాజా మాజీ చైర్మన్ మిద్దె నరేందర్





**బోధన్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

జానకంపేట్ సొసైటీ తాజా మాజీ చైర్మన్ మిద్దె నరేందర్ రాష్ట్ర మంత్రులను కలిసి సొసైటీ అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్‌లో గౌరవ రాష్ట్ర సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును ఇల్లందు సీనియర్ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆధ్వర్యంలో మిద్దె నరేందర్ కలిశారు. సొసైటీకి అవసరమైన ఎరువుల గోడౌన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, అలాగే జానకంపేట్ గ్రామంలో నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (%చీణజజదీ%) శాఖను ఏర్పాటు చేయాలని కోరుతూ మెమొరాండం సమర్పించారు. దీనిపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సానుకూలంగా స్పందించి బ్యాంక్ ఏర్పాటు, గోడౌన్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మధ్యాహ్నం సెక్రటేరియట్‌లోని తన చాంబర్‌లో గౌరవ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కూడా ఇల్లందు సీనియర్ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆధ్వర్యంలో మిద్దె నరేందర్ కలిశారు. సొసైటీ వెయిబ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని కేటాయించాలని, అలాగే సొసైటీ కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం జానకంపేట్ సొసైటీ అభివృద్ధికి దోహదపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**రెంజల్,డిసెంబర్ 29**
**( ప్రజా జ్యోతి న్యూస్ ):**



రెంజల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలు నూతన సంవత్సర వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఎస్సై చంద్రమోహన్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశంలో మద్యం తాగడం నిషేధమని మద్యం తాగి వాహనాలు నడిపినట్లు అయితే డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినట్లైతే కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. మద్యం మత్తులో ఇష్ట రాజ్యాంగ వాహనాలు నడపరాదని తమ అనుమతి లేకుండా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించరాదని అన్నారు. పరిమితికి మించి సౌండ్ సిస్టం వాడరాదని ప్రజలకు ఇబ్బంది కలిగే క్రాకర్స్, బాణసంచాలు పేల్చారాదని ఆయన స్పష్టం చేశారు. మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని ఒకవేళ ఇస్తే వాహన యాజమాన్యాలపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. త్రిబుల్ రైడింగ్ సైలెన్సర్ తీసేసి శబ్ద కాలుష్యం చేస్తూ వాహనాలు నడిపినట్లయితే అలాంటి వాహనాలను సీజ్ చేయబడతాయని తెలిపారు. అతివేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. ప్రతి వాహనదారుడు తూచా తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని ఆయన అన్నారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని వారిపై తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

## శ్రీ స్వయంభూ లింగేశ్వర ఆలయాన్ని సందర్శించిన పిట్ల కృష్ణ మహరాజ్.





**బోధన్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ స్వయంభూ లింగేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం శ్రీ లింగేశ్వర గుట్ట ఆశ్రమ పీఠాధిపతి పిట్ల కృష్ణ మహరాజ్ భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి, నిర్మాణ పనులపై ఆలయ కమిటీ సభ్యులతో కృష్ణ మహరాజ్ సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా ఆలయ నిర్మాణాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దైవభక్తితో పాటు తల్లిదండ్రుల ఆదరణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. తల్లిదండ్రులను గౌరవించే వారికే నిజమైన దైవ అనుగ్రహం లభిస్తుందని అన్నారు.

అలాగే ఉగాది అసలైన నూతన సంవత్సరం అని కృష్ణ మహరాజ్ స్పష్టం చేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ పండుగలను ఆధ్యాత్మిక భావంతో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు సురేష్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీటి కొరత తీర్చిన దూపల్లి సర్పంచ్.



**రెంజల్, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో గల పదవ వార్డులో నీటి సమస్య ఉందని కాలనీవాసులు చెప్పడంతో వెంటనే సర్పంచ్ దనూరి నర్సవ్వ స్పందించి వార్డ్ మెంబర్ అజయ్ సహకారంతో మోటర్ కు మరమ్మాత్తులు చేయించి వాడుకలోకి తీసుకు వచ్చారు. కాలనీలో గల నీటి సమస్య ను తీర్చినందుకు కాలనీవాసులు సర్పంచ్ కు మరియు వార్డ్ మెంబర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో గురుకుల విద్యార్థిని ప్రతిభ.

**బోధన్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో గురుకుల విద్యార్థిని ప్రతిభ చాటింది. ఏడపల్లి శివారులో గల గురుకుల పాఠశాల, కళాశాల కి చెందిన విద్యార్థిని మండలి వర్ధిని అండర్%-%14 రన్నింగ్ విభాగంలో పాల్గొని అద్భుత ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా క్రీడా సంఘం అధ్యక్షుడు రాజగౌడ్ వర్ధినికి పతకాన్ని అందజేసి అభినందించారు. వర్ధిని సాధించిన ఈ విజయంపై గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. గంగాశంకర్ హర్షం వ్యక్తం చేస్తూ, ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంచుతూ, ప్రేరణగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.




## సారంగాపూర్‌లో కోదండ రామాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు.

బోధన్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని సారంగాపూర్ షుగర్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఉన్న కోదండ రామాలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు ఉత్తర ద్వార దర్శన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు ఉత్తర ద్వారం ద్వారా శ్రీరామచంద్రుని దర్శనం చేసుకొని తరించాలని ఆలయ నిర్వాహకులు కోరారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు, ఆరాధనలు నిర్వహించనున్న నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## బోధన్‌కు చెందిన తాళ్ల పద్మకు రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం బాధ్యత

**బోధన్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో బోధన్‌కు చెందిన తాళ్ల పద్మ (సీడీపీఓ) కు సంఘం సంయుక్త కార్యదర్శిగా నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఎం. చంద్రశేఖర్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో సంఘం కీలక పాత్ర పోషిస్తోందని, కొత్త బాధ్యతలు స్వీకరించిన తాళ్ల పద్మ సంఘ బలోపేతానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. రమా, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కరిపే రవీందర్, ఉపాధ్యక్షులు దారం భూమన్నతో పాటు సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

